BHARATH SAMACHAR DIGITAL

12, అక్టోబర్ 2026, సోమవారం

భారత్ సమాచార్

# నెల్లికుదురు ప్రజావాణికి 13 ఫిర్యాదులు.. ఏ సమస్యలంటే?



భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా: ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా నెల్లికుదురు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలపై 13 దరఖాస్తులు సమర్పించారు.

వివిధ సమస్యలపై వినతులు

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద నరేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ నర్సింగరావు దరఖాస్తుల వివరాలను వెల్లడించారు.

ప్రజావాణికి అందిన 13 దరఖాస్తుల్లో నీటి సమస్యపై ఒకటి, విద్యుత్ సమస్యలపై రెండు, వ్యవసాయానికి సంబంధించి రెండు, రెవెన్యూ సమస్యలపై మూడు, హౌసింగ్‌కు సంబంధించి మూడు దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు. అలాగే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి ఒకటి, ట్రైబల్ వెల్ఫేర్ సమస్యపై మరొక దరఖాస్తు అందినట్లు వివరించారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రజావాణికి హాజరవుతున్నందున ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఇది మంచి వేదికగా ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. మండల కేంద్రంతో పాటు పరిధిలోని గ్రామాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.